రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931

# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 03 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 22 బుధవారం జనవరి 2025 | పేజీలు 8 వెల 4

## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ -: కేజ్రీవాల్



న్యూఢిల్లీ,జనవరి21
అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు.

ప్రత్యేకం

# నక్సల్స్‌లేని భారత్

### నక్సలిజానికి గట్టి దెబ్బ తగిలింది - నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు

న్యూఢిల్లీ,జనవరి21(
:చత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మంగళవారం14 మంది నక్సలైట్లు మృతిచెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు. మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు. ఒడిశా-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో.. సీఆర్పీఎఫ్, ఎస్ఓజీ ఒడివా, చత్తీస్‌ఘడ్ పోలీసులు 14 మంది నక్సల్స్‌ను జాయింట్ ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టారని, నకల్స్ రహిత్ భారత్ లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌తో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నట్లు కేంద్ర మంత్రి



షా పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతిచెందారు.

2

## వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ



ఉత్తరప్రదేశ్,జనవరి21
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది.

2



## కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు

### తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

2

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

హైదరాబాద్,జనవరి 21
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు.

## పదేళ్లల్లో ఒక్క రేషన్ కార్డయినా ఇచ్చారా


ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం
ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం



## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

-కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
-రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
-సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

2



## బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

# నగర మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం

### ఎమ్మెల్యే తలసాని నివాసంలో కార్పోరేటర్ల భేటీ - హాజరైన నగర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,జనవరి 21(
బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో నగర ఎమ్మెల్యేలు దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది.



# బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మిని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు. లా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మి రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మిపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. రోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.

# ఈనెల 22 నుంచి 31 వరకు బాల ఆధార్ నమోదు క్యాంపులు

ఆలమూరు,

: 0-5 ఏళ్ల వయస్సు గల చిన్నారుల ఆధార్ నమోదుకు అవకాశం కల్పిస్తూ బుధవారం నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో బాలఆధార్ కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి తెలిపారు. బాల ఆధార్ కేంద్రాల నిర్వహణపై ఎంపీడీవో ఏ రాజు, బాల ఆధార్ నిర్వాహకుడు పాలూరి త్రిమూర్తులు ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. 22వ తేదీ ఆలమూరు, 23వతేదీ ఉదయం చెముడులంక, మధ్యాహ్నం బడుగువానిలంక, 24వ తేదీ ఉదయం నర్సిపూడి, మధ్యాహ్నం నవాబుపేట, 25వ తేదీ ఉదయం జొన్నాడ, మధ్యాహ్నం మూలస్థానం, 27వ తేదీ చొప్పెల్ల, 28వ తేదీ ఉదయం చింతలూరు, మధ్యాహ్నం పెదపళ్ల, 29వ తేదీ ఉదయం పెనికేరు, మధ్యాహ్నం కలవచర్ల, 30వ తేదీ ఉదయం పినపళ్ల, మధ్యాహ్నం సంధిపూడి, సూర్యారావుపేట, 31వ తేదీ ఉదయం మడికి, మధ్యాహ్నం గుమ్మిలేరుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బాల ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

# పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి.

**- పశు వైద్య శిబిరాల రాష్ట్ర ప్రత్యేక అధికారి రాధాకృష్ణ.**

ఆలమూరు,

రాష్ట్రంలో పశుగణాభివృద్ధి చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిచారించిందని పశువైద్య శిబిరాల రాష్ట్ర ప్రత్యేక అధికారి కె రాధాకృష్ణ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్లలో పశు వైద్యాధికారి ఈదల శ్రీనివాస్ చౌదరి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి కే. వెంకట్రావు తో కలిసి రాధాకృష్ణ మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఈనెల 21 నుంచి 30 వరకు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్య సాయం మందులు పంపిణీ చేయనున్నట్లు రాధాకృష్ణ వివరించారు. పశువులకు మెరిగిన వైద్య సాయం అందించే విధంగా చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్ ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఆలమూరు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ అనిత, గుమ్మిలేరు పశువైద్యాధికారి సుభాష్ , పినపల్ల పశువైద్యాధికారి ఈదల శ్రీనివాస్ చౌదరి రైతులకు మందులు పంపిణీ చేశారు.



# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు: చంద్రబాబు

దావోస్,జనవరి 21

టాటా సంస్థతో కలిసి అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు కోసం ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో సీఐఐ కేంద్రం ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా సీఐఐ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. శిక్షణ, సలహా సేవలతో పరిశ్రమల్లో పోటీతత్వం నెలకొల్పుతామన్నారు. భారత్ 2047 విజన్ మేరకు ముందుకు సాగుతామన్నారు.

# సిఆర్‌డిఎ భూముల్లో అక్రమంగా సాగు

**-యంత్రాలతో దున్నేసిన అధికారులు**

అమరావతి,జనవరి 21(

రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు గ్రామంలో సి ఆర్ డి ఎ భూముల్లో అక్రమంగా సాగు చేస్తున్న పంటలను అధికారులు దున్నివేశారు. సుమారు 40 ఎకరాలలో పంటలు సాగుచేస్తు న్నారని అధికారులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన భూముల్లో పంటల సాగు చేపట్టవద్దని సి ఆర్ డి ఎ అధికారులు ఇటీవల రాజధాని గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహించారు. అక్రమంగా పంటల చేసే వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ శాఖ మూరులో కొంతమంది మినుము, కంది తదితర పంటలు సాగు చేస్తుండడంతో అధికారులు మంగళవారం పంటల తొలగింపు చర్యలు చేపట్టారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రోక్లైనర్ తో పంటలను తొలగించారు.

# బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 'సంకల్ప్ పాత్ర-2'ను బీజేపీ లోక్‌సభ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మంగళవారంనాడు విడుదల చేశారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

# త్వరలోనే నక్సల్స్‌లేని భారత్ : అమిత్‌షా

దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 14కు చేరినట్లు ఆయన చెప్పారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు జయరాం అలియస్ చలపతిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి భద్రతా దళాలను ప్రశంసించారు. 2026 మార్చి నాటికి చత్తీస్‌ఘడ్ నుంచి నక్సలిజాన్ని తరిమివేయనున్నట్లు చెప్పారు. సైనికుల సాధించిన విజయం అద్భుతమని, వారి సాహసానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఏడాది చత్తీస్‌ఘడ్‌లో 40 మంది నక్సల్స్ మృతిచెందారు. బీజాపూర్ జిల్లాలో జనవరి 16వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతిచెందిన విషయం తెలిసిందే. గత ఏడాది చత్తీస్‌ఘడ్‌లోని భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

# వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ

వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సైతం ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా

హైదరాబాద్,జనవరి21 పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# రైతులకు ప్రయోజనం కోసం కేంద్రం కృషి: శ్రీనివాసవర్మ

రాజమండ్రి,జనవరి 21

రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నదే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని బిజెపి ఎంపి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖా సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. రాష్ట్రంలో పండిస్తున్న పసుపు, మిరప ఉత్పత్తులలో దేశం ప్రథమ స్థానంలో ఉందని ఆయన అన్నారు. ఆయన రాజమండ్రిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'సిటి ఆర్ఐ పరిధిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తుంది. టూబాకో నిషేధం కొనసాగుతున్నందున ఇతర పంటలపై పరిశోధనలు చేయాలి. రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నదే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. సిటిఆర్ఐ పరిధిలో మరో 4 పంటలను కలిపి ఉత్పత్తి పెంచాలి. గోదావరి జిల్లాల్లో రైతులు, సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు పరిశోధనలు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

హైదరాబాద్,జనవరి 21

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. బడ్జెట్ కేటాయింపులు, లోన్స్ ద్వారా నిధులు సమకూర్చినట్లు రామకృష్ణారావు సమాధానం ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ÷ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 ÷నాన్షియల్ ఇయర్లో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు. కాగా.. గతంలోనే ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, ఇంజనీర్లతో అఫిడవిట్‌లను తీసుకుంది కమిషన్. ఆ అఫిడవిట్‌లను ముందు పెట్టుకునే కమిషన్ బహిరంగ విచారణ చేస్తోంది. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది.

## సంపాదకీయం

# కాలుష్యంపై కానరాని హామీలు !

మంగళవారం 21-1-2025

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ

ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

---

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ ఎన్నికలు

### ఆప్ ప్రజాదరణకు గండికొట్టేలా బిజెపి యత్నాలు
### సిఎం అభ్యర్థిని ప్రకటించడంలో పార్టీల వైఫల్యం

న్యూఢిల్లీ,జనవరి21

ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది.మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజీవ్రాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశింపలేరు.దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజీవ్రాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. కేజీవ్రాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజీవ్రాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# కేంద్రం నుంచి బడ్జెట్ కేటాయింపులపై ఆశ

### -రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై శాఖల కసరత్తు

అమరావతి,జనవరి21 కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో ప్రతిపాదనలకు సింబంధించి ఇప్పటికే నివేదికలు అందచేశారు. కేంద్రం నుంచి వివిధ రంగాలకు రాబట్టాలనుకున్న మొత్తాలకు లెక్కలు వేసి పంపించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి కసరత్తుచేస్తున్నారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. కీలక శాఖల నురచి ఇరదుకోసం భారీ ప్రతిపాదనలే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోరది. అది ఎంతలా అరటే కేటాయిరపులకు వీలు కాని విధంగా ఈ ప్రతిపాదనలు ఉరటున్నట్లు సమాచారం. వాస్తవానికి కావాల్సిన మొత్తం కన్నా అధికంగా నిధులు కోరుతున్నట్లు తెలిసిరది. ప్రధానంగా కొన్ని పెద్ద శాఖలు సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలైతే వేల కోట్లలో ఉరటున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మూడో వారంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికోసం ఇప్పటికే అన్ని శాఖలకు ఆర్థికశాఖ నిర్దిష్ట మార్గదర్శకాల తో సర్క్యులర్ జారీ చేసిరది. ఏయే రంగాల్లో, ఎలారటి తరహాలో ప్రతిపాదనలు పంపిరచాలన్నది కూడా స్పష్టం చేసిరది. అనేక శాఖలు ఈ మార్గదర్శకాలను పట్టిరచుకోకుండానే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారర. ప్రధానంగా నీటిపారుదల, పంచాయితీరాజ్, పట్టణాభివృద్ధి, విద్య, వైద్యం వంటి శాఖలు తయారుచేస్తున్న ప్రతిపాదనలు పరిమితి దాటి ఉరటున్నట్లు తెలిసింది. అలాగే చిన్న చిన్న శాఖలు కూడా అవసరాలకు మిరచే ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోరది. గతేడాది వ్యయానికి అనుగుణంగానే కొత్త ప్రతిపాదనలు ఉరడాలన్నది ఆర్థికశాఖ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. కేటాయిరచిన నిధులు ఎరత, విడుదల చేసిన మొత్తం, అరదులో ఖర్చు చేసినది ఎరత అన్నది అధ్యయనం చేసిన తరువాతే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్దేశించింది.

# గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మార్పు

### గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ట్రంప్ ఆదేశం

వాషింగ్టన్,జనవరి21

అందరూ ఊహించినట్లే తొలిరోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యుత్తమ, శక్తిమంతమైన దేశంగా దాని స్థానాన్ని అది పొందిందని వ్యాఖ్యానించారు. ఆయన జనవరిలో మార్ ఎ లాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వేళ తొలిసారి ఈ విషయాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ ప్రదేశాలను మాదక ద్రవ్యాల ముఠాలు నియంత్రి స్తున్నాయని తాను అమెరికా సరిహద్దులను బలోపేతం చేస్తానని వెల్లడించారు. ఉత్తర అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే 9వ అతిపెద్ద జల వనరు ఇది. తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈనేపథ్యంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలి నుంచి వ్యతిరేకిస్తోంది. ఇటీవల ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ.. 1607లో గల్ఫ్ఆఫ్ మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లను చూపించారు. గతంలో కూడా అమెరికాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించేవారని పేర్కొన్నారు. 'మౌత్ ఆఫ్ రియో గ్రాండ్' అనే ప్రదేశంలో అమెరికా, మెక్సికోల మధ్య దీని సరిహద్దులు మొదలవుతాయి. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈ ప్రదేశం అత్యంత కీలకమైంది. ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికి పైగా శుద్ధి చేసిన గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే దొరుకుతుంది. గ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేసే విషయంలో తమతో పాటు డెన్మార్క్ కూడా కలిసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఓవల్ ఆఫీస్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ 'గ్రీన్‌ల్యాండ్ ఓ అద్భుత ప్రదేశం. అంతర్జాతీయ భద్రత కోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరం. ఈవిషయంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుంది అని కచ్చితంగా నమ్ముతున్నాను' అని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకసారి గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు జరిపింది.

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు

### పలు అంశాలపై కీలక ఆదేశాలు
### దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు

వాషింగ్టన్,జనవరి21 ):

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాంతంత్యం÷-రపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేశారు. చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు. దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే పక్రియ ప్రారంభ మైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటించారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నిక అనంతరం క్యాపిటల్ లో జరిగిన దాడి కేసులో ఇరుక్కున్న రిపబ్లికన్లకు ఊరట కల్పించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసన ట్రంప్ ఎన్నికల హామీ మేరకు 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్ష కల్పిస్తూ, వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులు కొట్టివేయాలని అటార్నీ జర్నల్‌ను ఆదేశించారు. బైడెన్ హయాంలో దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై కొంతమేర నియంత్రణ ఉండేది. చట్టప్రకారం హద్దు దాటి మాట్లాడేందుకు అవకాశం లేదు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై సెన్సార్ తొలగిస్తూ సంతకం చేశారు. చైనా ఆధీనంలో ఉన్న పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు.పరిపాలనలో తనకు పూర్తి నియంత్రణ వచ్చే వరకు అధికారులు సొంతంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

# గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు

### మరో వెయ్యి మంది ఉద్యోగాలు తొలగిస్తామంటూ హెచ్చరిక

### అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక నిర్ణయం

అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటివారిని గుర్తించే పక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైన వారిలో అలాంటి వెయ్యి మందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్స్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితో పాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యూఎస్ క్యాపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చినవారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు. పలు కేసుల సుడి గుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టిన పట్టు వదలకుండా రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు డొనాల్డ్ ట్రంప్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36 పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

### రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

### ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,జనవరి21

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ వివాదం

### ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

హైదరాబాద్,జనవరి21

నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలవిద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం హర్షణీయమ

మంచాల, సూర్య న్యూస్ ప్రతినిధి జనవరి 21



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్ణయించడం ఎంతో సంతోషకరమని టి ఎస్ యు టి ఎఫ్ మంచాల మండలఅధ్యక్షులు ఎమ్. డి. అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జారామ్ అన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృత్ఞతలు తెలియ జేశారు.రాష్ట్రవ్యాప్తంగా425ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1.70(లక్ష డెబ్బై వేల మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నియోజక వర్గ మండల కేంద్రాలలో ఉండడముతో పలువురు విద్యార్థులు దూర ప్రాంతాలనుండి రాకపోకలు సాగించాల్సి వస్తుంది. పొద్దున్నే భోజనం తెచ్చుకొనే వీలు లేని వారు మధ్యాహ్నానికి ఇంటికీ వెళ్ళి పోతున్నారు, దీనివల్ల జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలు చేయడం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరుగు తుందన్నారు.

## అశ్లీలతకు తావు లేకుండా సంక్రాంతి

### -బొత్సకు కౌంటర్ ఇచ్చిన మంత్రి అనిత

విజయనగరం,జనవరి 21

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియవని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, శాసనసభ్యులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు. అశ్లీలతకు తావివ్వలేదని చెప్పారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదని... ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పలు మంత్రి పదవుల్లో కొనసాగిన బొత్సకు ముద్దాయికి, సాక్షికి తేడా తెలియకపోవటం బాధాకరమని చెప్పారు. రామతీర్థంలోని రాముని విగ్రహ ధ్వంసం కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తికి సహకరిస్తే బొత్స వ్యాఖ్యల్లో వారి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. కోటి
సభ్యత్వాల స్ఫూర్తితో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. టీడీపీకి బలం, బలగం కార్యకర్తలేనని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## అభివృద్ధి కోసం చంద్రబాబు కృషి: ప్రత్తిపాటి

పల్నాడు,జనవరి 21( ): కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మైనస్ డిగ్రీల చలిలో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత పాలకులు పెట్టుబడుల ఆకర్షణకు స్వస్తి చెప్పి, చలి వేస్తోందని ఇళ్లలో పడుకున్నారని విమర్శించారు. చంద్రబాబు వయస్సుని, వాతావరణాన్ని లెక్కచేయక రాష్ట్ర పురోగతి కోసం ఎంతో పాటుపడుతున్నారని చెప్పారు. అధికారులు బాధ్యతా యుతంగా పనిచేస్తేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను నిలబెట్టినట్లే అమరావతి నిర్మాణం చేస్తారని తెలిపారు. చంద్రబాబు ఏపీని ప్రపంచం గర్వించే స్థాయిలో నిలుపుతారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## తొలి 8 రోజుల్లోనే పాల్గొన్న 8.81 కోట్ల మంది భక్తులు

### -కుంభమేళాలో పాల్గొన్న గౌతమ్ అదానీ

ఉత్తరప్రదేశ్,జనవరి21 :

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో కన్నుల పండువగా మహా కుంభమేళా జరుగుతున్నది. రోజుకు కోటి మందికిపైగా భక్తులు ఈ మహా కుంభమేళాకు తరలివస్తున్నారు. తొలి 8 రోజుల్లోనే 8.81 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాలో పాల్గొన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తాజాగా అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మహా కుంభమేళాకు వెళ్లారు. అక్కడ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహా కుంభమేళాలో ఇస్కాన్ టెంపుల్ వాళ్లు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ క్యాంపులో అదానీ తన సేవలు అందించారు. ప్రసాదం తయారీలో ఆయనలో పాల్గొన్నారు. ఇస్కాన్ టెంపుల్ వారితో కలిసి ఆయన ఈ సేవ చేశారు. కుంభమేళా జరిగినన్ని రోజులు అంటే జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కూడా తమ క్యాంపులో ప్రసాద వితరణ జరుగుతుందని ఇస్కాన్ టెంపుల్ వారు తెలిపారు. గౌతమ్ అదానీ ప్రసాద తయారీ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

## గణతంత్ర వేడుకల కోసం ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్

న్యూఢిల్లీ,జనవరి21

భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ రిహార్సల్స్ జరుగుతున్నాయి. వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలిక్యాప్టర్‌లు, విమానాలతో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది చేస్తున్న విన్యాసాలు అబ్బురపరుస్తున్నాయి. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముందు ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అదేవిధంగా ప్రతి ఏడాది ఒక విదేశీ అధినేతను భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం కూడా ఆనవాయితీగా కొనసాగుతున్నది. కరోనా సమయంలో రెండేళ్లు తప్ప ఈ ఆనవాయితీకి ఎప్పుడూ బ్రేక్ పడలేదు. ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో చీఫ్ గెస్టుగా వస్తున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్‌కు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## జూరాల డ్యామ్ నుంచి నీరు లీకేజీ

మహబూబ్‌నగర్,జనవరి21 :

ఓ వైపు కృష్ణా నదిలో నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్.. మరో వైపు ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వృధాగా కృష్ణమ్మ దిగువకు పోతున్నది. తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రాజెక్టును వెంటాడుతున్నది. క్రస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది.

## బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగింపు

### -అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు

### -బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు

నల్లగొండ,జనవరి21

నల్లగొండలో కేటీఆర్ రైతు మహాధర్నా ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. రైతు ధర్నాకు పోలీసులు అనుమతించలేదు. అయితే అప్పటికే నల్లగొడ పట్టణంలో ధర్నాకు సంభందించి ఫెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కాగా, అర్ధరాత్రి వాటిని తొలగిస్తుండగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించారు. అయినప్పటికి అధికారులు ఫ్లెక్సీని తొలగించారు. కాంగ్రెస్ చెత్త రాజకీయాన్ని ప్రశ్నించేందుకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించలేదు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తుండటంతో కమిషనర్ ఛాంబర్ లోనే పార్టీ కౌన్సిలర్లు, నేతల్తో కలిసి భూపాల్ రెడ్డి బైఠాయించారు. కాగా, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనలో హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పూల కుండీలు విసురుతూ దాడికి యత్నించారు. కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై పోలీసులు చూస్తూ ఉండి పోయారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మాజీ ఎమ్మెల్యే కంచర్లతో సహా బీఆర్ఎస్ నేతలను బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులతో తీవ్ర తోపులాటలో భూపాల్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఉండటం గమనార్హం.

## మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

### -మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన

మహబూబ్‌నగర్,జనవరి21 )

: వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

## కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

### -పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్

కాళేశ్వరం,జనవరి21

):ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం (ద్రాక్షారామం, శ్రీశైలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడినవి.ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.



-ఇతర రాష్ట్రాల నుంచి పేషెంట్ల తరలింపు

-విశ్వసనీయ సమాచారంతో అధికారుల దాడులు

-ఆస్పత్రి సీజ్, డాక్టర్‌పై చర్యలకు సిద్ధం

-ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గంలో ఆర్ఎంపీ వైద్యుల ఇష్టారాజ్యం

చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

# అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ దొంగలు



**రంగా రెడ్డి,సూర్య న్యూస్ ప్రతి నిధి :** కాసులకు కక్కుర్తి పడి ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా కిడ్నీలు మార్పిడి చేస్తున్న సంఘటన మంగళవారం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో గల అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వెలుగుచూసింది.

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన నలుగురిని తీసుకువచ్చి కిడ్నీలు మార్పిడి చేస్తున్నారు. స్థానికంగా ఉండే కొన్ని ఆసుపత్రులతో కుమ్మక్కై అమాయకుల్ని ఆసరాగా చేసుకొని కిడ్నీలను మార్పిడి చేస్తూవాటిని అమ్ముకుని లక్షలలో డబ్బులు దండుకుంటున్నారు. అక్రమంగా ఆపరేషన్లు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతోని రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఉజ్బెకిస్తాన్ లో చదివిన డాక్టర్ పేరిట పర్మిషన్ ఉండగా ఒక ఫిజీషియన్, ఒక ప్లాస్టిక్ సర్జన్ ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుమతి ఉన్నది. యూరాలజిస్ట్ డాక్టర్ పర్మిషన్ ఆసుపత్రికి లేదు. దీంతో అలకనంద ఆస్పత్రిని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. డాక్టర్లు పరారీలో ఉండగా అలకనంద హాస్పిటల్ ఎండి సుమంత్ చారీని, ఆసుపత్రి సిబ్బందిని సరూర్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి అరెస్ట్ చేశారు. బాధిత రోగులను హుటాహుటిన అక్కడ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుమతి లేకుండా, అక్రమంగా ఆపరేషన్లు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆస్పత్రులను ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే ఆయా డాక్టర్లపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్ వో గీతా, సరూర్ నగర్ పి హెచ్ సి వైద్యురాలు అర్చన, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, ఏసీపీ కృష్ణయ్య, సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి, సెక్టార్ ఎస్ఐ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనూ...**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు కాసుల కక్కుర్తితో పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరైన వసతులు, అర్హతలేని డాక్టర్లతో వైద్యం నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లకు గతంలో నోటీసులు ఇచ్చి సీజ్ చేశారు. కానీ రాజకీయ పలుకుబడి, ఇతరత్రా ఒత్తిళ్లతో కొన్నిరోజులకే ఆ క్లినిక్‌లన్నీ మళ్లీ తెరచుకున్నాయి. కాగా ఇటీవల ఓ క్లినిక్‌లో కాలం చెల్లిన పరికరాలతో, వాటికి ఎలాంటి అనుమతులు లేకుండా వైద్యం చేయడంతో ఓ వ్యక్తి ప్రాణాల మీదకు వచ్చిన సంగతి వెలుగులోకి వచ్చింది. అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి, నోటీసులతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా



తనిఖీలు పకడ్బందీగా నిర్వహించి, నకిలీ డాక్టర్లు, హాస్పిటళ్లను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అందిస్తాం

## -ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య న్యూస్ ప్రతినిధి జనవరి 21 ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల, చర్ల పటేల్ గూడగ్రామ సభల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రజలు ప్రజాపరిపాలనని కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు.ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజలపై భారం వేసిందని,ఎంత అప్పు ఉన్నా అర్హులైన పేద ప్రజలు ప్రతి ఒక్కరికి 6 గ్యారెంటీ లను అందిస్తామన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయము,రాజాకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తాం, మొదటి విడతలో వితంతువులకు,వికాలాంగులకు, అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తాం,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తా,రేషన్ కార్డు జారీ విషయంలో ప్రభుత్వ విధివిధానాలు అధికారులు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి.6 గ్యారెంటీల అమలులో అపోహలకు తావివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

## -పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి.

తుర్కయంజాల్,సూర్య న్యూస్ :ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డిఅన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మంగళవారం తొర్రూర్, రాగన్న గూడ, మునుగనూర్ ,కోహెడ, బ్రాహ్మణపల్లి లో వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయగా తొర్రూర్ వార్డు లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ. ప్రభు త్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, రేషన్‌కార్డుల్లో సవరణలు, రైతు భరోసా కల్పిస్తున్న ట్లు చెప్పారు. కొందరికి నూతనంగా కార్డులు మంజూరయ్యాయని, ఆయా జాబితాల్లో పేర్లు లేనివారు అర్హులై తే నూతనంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉండి కుటుంబ సభ్యుల పేర్లు లేకుంటే కనమో దు చేసుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో కమిషనర్ అమరెందర్ రెడ్డి,
కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్త,వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,నక్క శివలింగం గౌడ్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కొండ్రు మల్లేష్, డిఈ.బిక్షపతి,ఆర్.ఓ.శ్రీనివాసులు,ఏ. ఈ. చంద్రశేఖర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కమిషన్‌కు వేణుస్వామి క్షమాపణలు

హైదరాబాద్,జనవరి 21(

మహిళా కమిషన్ నోటీసులతో దెబ్బకు దిగి వచ్చిన వేణుస్వామి క్షమాపణలు చెప్పారు. అలాగే గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. గతంలో నాగచైతన్య, సమంతలు ఎలా అయితే విడిపోయారో.. ఇప్పుడు నాగ చైతన్య, శోభితలు కూడా ఎక్కువ కాలం కలిసి ఉండరని జోష్యం చెప్పిన వేణు స్వామి.. ఉమెన్ కమిషన్ ముందు నాగ చైతన్య, శోభితలపై గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉమెన్ కమిషన్‌కు కూడా ఆయన క్షమాపణలు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకూడని వేణు స్వామిని ఉమెన్ కమిషన్ హెచ్చరించింది. ఫిలిం జర్నలిస్ట్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఉమెన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఉమెన్ కమిషన్, వేణు స్వామికి నోటీసులు జారీ చేసింది. ఉమెన్ కమిషన్ నోటీసులను సవాలు చేస్తూ వేణు స్వామి హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు కూడా ఉమెన్ కమిషన్ ముందు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేణు స్వామికి మరోసారి నోటీసులు జారీ చేసింది ఉమెన్ కమిషన్. దీంతో మంగళవారం ఉమెన్ కమిషన్ కార్యాలయానికి హాజరైన వేణు స్వామి.. గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపి, క్షమాపణలు కోరాం

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ

-అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

-కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**యాచారం సూర్య న్యూస్ (జనవరి 21):.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాతకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క్ నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఆత్మీయ భరసా, రైతు భరోసా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి గ్రామ సభలో అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# జేఈఈ మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాల్సిన సందర్భంగా నిబంధనలు

నెల్లూరు, ఈ నెల 22 వ తేదీ నుండి జరిగే జె ఇ ఇ మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. కోవూరు మండలం గంగవరం లోని గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , పొట్టేపాలెంలోని ఇయాన్ డిజిటల్ జోన్,తిరుపతి జిల్లా కోట లోని ఎన్‌బికెఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలలో పరీక్షలు జరుగుతాయన్నారు.

ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు జరగనున్న జేఈఈ మెయిన్స్ పరీక్షకు అడ్మిట్ కార్డులను జాతీయ పరీక్షల సంస్థ విడుదల చేసింది. 22 నుండి 24వ తేదీ వరకు నిర్వహించబోవు పరీక్షకు ఎన్ టి ఎ వెబ్సైట్ నుండి అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవలసిందిగా తెలిపింది. ఆ తర్వాత తేదీల పరీక్షకు తదుపరి డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.

జేఈఈ మెయిన్స్ విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు

1. గేట్ మూసివేసే సమయం తర్వాత, అంటే పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 30 నిమిషాల ముందు అభ్యర్థులెవరూ ప్రవేశించడానికి అనుమతించబడరు. 2. సూచించిన 'ఎంట్రీ స్లాట్' ప్రకారం అభ్యర్థి తప్పనిసరిగా కేంద్రానికి చేరుకోవాలి.

3. అడ్మిట్ కార్డ్, అండర్‌టేకింగ్, చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్ మరియు సరైన పరీక్ష లేకుండా అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడరు. 4. హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్ ద్వారా ఫ్రిస్కింగ్ నిర్వహించబడుతుంది. 5. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి వ్యక్తిగత పారదర్శక నీటి సీసా, ఒక సాధారణ పారదర్శక పెన్, ఎన్‌టిఎ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేయబడిన అండర్‌టేకింగ్‌తో పాటు అడ్మిట్ కార్డ్ (ఎ4 సైజు పేపర్‌పై స్పష్టమైన ముద్రణ) తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

6.రిజిస్ట్రేషన్ సమయంలో ఆన్‌లైన్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేసినట్లు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ మరియు చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడెంటిఫికేషన్ ప్రూఫ్

7. పరీక్ష రాసే విద్యార్థులు తమ ధ్రువీకరణను తెలిపే ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులను తీసుకెళ్లడం తప్పనిసరి. పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు లేదా 12వ తరగతి అడ్మిట్ కార్డు, అభ్యర్థి ఫొటో ఉన్న బ్యాంకు పాసుపుస్తకం.. వీటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకెళ్లాలి. పరీక్ష కేంద్రానికి పాస్‌పోర్టు సైజ్ ఫొటోను తీసుకెళ్లడం మరిచిపోవద్దు.

8. మీరు ఆన్‌లైన్ దరఖాస్తు చేసినప్పుడు అప్‌లోడ్ చేసిన ఫొటోను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లాలి. ఎందుకంటే దాన్ని అటెండెన్స్ షీట్‌పై అతికించాల్సి ఉంటుంది. విద్యార్థులు ట్రాన్స్‌పరెంట్‌గా ఉండే బాల్‌పాయింట్ పెన్‌ను తీసుకెళ్లాలి.

9. దివ్యాంగులైన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు తమవెంట మెడికల్ ఆఫీసర్ ధ్రువీకరించిన సర్టిఫికెట్‌ను తీసుకెళ్లాలి.

10.పరీక్ష సమయానికి రెండు గంటలు ముందుగానే చేరుకొనేలా ప్లాన్ చేసుకోండి. అడ్మిట్ కార్డులో పేర్కొన్న సమయానికి మీకు కేటాయించిన పరీక్ష కేంద్రం వద్ద రిపోర్టు చేయండి. పరీక్ష హాలు తెరవగానే మీకు కేటాయించిన సీట్లో కూర్చొని అన్నీ ఉన్నాయో, లేదో సరిచూసుకోండి.

11. పరీక్ష కేంద్రంలో ఇచ్చే రఫ్ షీట్లపైనే కాలిక్యులేషన్లు /రైటింగ్ వర్కు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత రఫ్ షీట్లను కచ్చితంగా ఇన్విజిలేటర్‌కు అందజేయాలి

## హైస్కూల్లో ఉన్న భారీ వృక్షాన్ని తొలగించాలి



వలేటివారిపాలెం,

మండలంలోని నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయుని గది ఎదురుగా ఉన్న భారీ వృక్షము ఏ క్షణాన కుప్పకూలి పోతు%శీ%ధోనని విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది సుమారు 150 మంది ఉన్నారు. ఈ వెపున రాకపోకలను చేయాలంటే వారు తీవ్రక్కట్లుకు గురి వుతున్నారు. వృక్షాన్ని యుద్ధ ప్రాతిపదికన తొలగించకపోతే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, పాఠశాలకు ప్రతిరోజు వచ్చి పోయే తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు మాధవరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పేర్కొన్నారు,. భారీ వృక్షం వలన వేర్లు పాఠశాల గోడ, బండ పరుపులలో వెళ్లి పాఠశాల ప్రాంగణము దెబ్బతినే అవకాశం ఉందని వాపోతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు చింతి%శీ%చినా ప్రయోజనం ఉండదు. ఆస్తి నష్టం , ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులు భాధ్యత వహించవలసి ఉంటుందని పలువురు హెచ్చరిస్తున్నారు. డి ఈ ఓ బాలాజీ రావుతో సమస్యను ప్రస్తావించగా ఉప విద్యాశాఖ అధికారి జానకి రామ్, హెచ్ ఎం లకు వృక్షాన్ని తొలగించాలని ఆదేశాలను ఇస్తామని చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వృక్షాన్ని తొలగించే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పందలపాడు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు



కందుకూరు,

పందలపాడు, పాలూరు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దూడలు, మరియు గేదలకు డివార్మింగ్ మందులు, కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో కందుకూరు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ గారు మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు మరియు గ్రామ నాయకులు కంజుల.రామచంద్రారెడ్డి,కూనం.సింగారెడ్డి,సురే. ప్రభాకరరెడ్డి, వినోద్ రెడ్డి పశు పోషకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యసేవలే మేలైనవి.

-కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ.



రాజమండ్రి రూరల్,

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామీణ వైద్యానికేకాక, ప్రజలు అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలను పొందాలని, ప్రజల వద్దకే వైద్య సేవలు అందిస్తుందని కడియం మండలం కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ తెలిపారు. ఉత్తరాంధ్ర నుండి వలస వచ్చిన కుటుంబం తమ గ్రామంలో జీవనోపాధి పొందుతున్నారని, ఇదే కుటుంబానికి చెందిన మోహన్ ఉపాధి కోసం కరీంనగర్ వెళ్లి ప్రమాదానికి గురై స్వగ్రామం చేరుకుని స్థానికంగా వైద్యులతో చికిత్స పొందితుండగా అతనికి గాయాలు తగ్గకపోవడంతో పనులకు వెళ్లలేక ఇంటికి పరిమితం అయ్యాడు. మోహన్ కుటుంబం ఆవేదనకుగురై గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రాంజీని ఆశ్రయించారు. స్పందించిన సర్పంచ్ కడియపులంక పిహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ మౌర్య, వైద్య సిబ్బందితో కలిపి మోహన్ ఇంటికి వెళ్లారు. డాక్టర్ మౌర్య రిపోర్టులు పరిశీలించి, మెహన్ కు మెరుగైన వైద్యం వైద్యం అందించేందుకు రాజమండ్రి జిజిహెచ్ వైద్యులతో మాట్లాడి ఆసుపత్రికి తరలించారు. మోహన్ కోలుకుంటున్నట్లు సర్పంచ్ రాంజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సేవలు పొందడం ద్వారా మేలు జరుగుతుందని, ఆరోగ్య విషయాల్లో నిర్లక్ష్యం చేయకూడదని, గ్రామంలో వున్న ప్రభుత్వ వైద్యులు సేవలు వినియోగించు కోవాలని ప్రజలను కోరారు. మోహన్ కుటుంబానికి ఆర్థికంగా అన్నివిధాలా కూడా తన సాయం ఉంటుందని భరోసా కల్పించారు.

## దాడి కేసు నమోదు

గుడ్లూరు,

మండల కేంద్రమైన గుడ్లూరులో సోమవారం రాత్రి 09:45 గంటల సమయంలో గుడ్లూరు సినిమా హాలు సమీపంలో ఉన్న హాస్టల్ వద్ద దామా హరికృష్ణను ప్రభు మరియు కొంతమంది కలిసి బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ అందరూ కలిసి కొట్టినారు, వారి బారి నుండి తప్పించుకొని, అంతట చికిత్స నిమిత్తం కందుకూరు ఏరియా హాస్పిటల్ కు చేరడమైనది. హరికృష్ణ ఫిర్యాదు మేరకు గుడ్లూరు ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం హరికృష్ణను మంగళవారం మధ్యాహ్నం ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు

## రోడ్డు భద్రతా మాసోత్సవాలలో పాల్గొన్న టీ.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల వాలంటీర్లు





కందుకూరు

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు కందుకూరు పట్టణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాలలో స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులు రోడ్డు భద్రతపై నినాదాలు చేసుకుంటూ, ప్రజలకి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పోలీసులకు సహకరించాలని, రోడ్డు భద్రత అనేది ప్రజలందరి బాధ్యత అని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీమతి షేక్ షానాజ్ బేగం గారు ప్రసంగిస్తూ యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రానం ధరించాలని, ప్రమాదాలు జరగకుండా మనమే జాగ్రత్త వహించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ సీఐ, అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, జడ్పీ హైస్కూల్ బాయ్స్ %డ% గర్ల్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్టిక్కర్ ను నెంబర్ ప్లేట్ పై వ్రాసుకొని హల్ చల్ చేస్తున్న ప్రైవేట్ బ్యాంకు సిబ్బంది

కందుకూరు,

ఎమ్మెల్యే స్టిక్కర్ను అనధికారికంగా నెంబర్ ప్లేట్ పై వ్రాసుకుని హల్ చల్ చేస్తున్న ఒక ప్రైవేటు బ్యాంకు సిబ్బంది. ఎమ్మెల్యే కి ఎలాంటి సంబంధం లేనటువంటి కొందరు వ్యక్తులు తమ వాహనాలపై ఎమ్మెల్యే స్టిక్కర్ను అనధికారికంగా అంటించుకుని రకరకాలుగా పట్నంలో తిరుగుతున్న ఘటన కందుకూరులో చోటుచేసుకుంది వీరు కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్ అంటించి చక్కరలు కొడుతూ కందుకూరులో ఒక టీ దుకాణం వద్ద టీ తాగుతున్న నేపథ్యంలో కొందరు వారిని ఎమ్మెల్యే స్టిక్కర్ కారు కుఎలా వేశారని? మీరు ఎవరని? ప్రశ్నించగా వారు నీళ్లు నములుతో సమాదానం దాటవేశారు. ఇలాంటి ఘటనలు మరల మరల జరగకుండా ఆర్టీవో అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన

-జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

జనసేన పార్టీ

అమరావతి

జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారికి లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొంది.

## ఎపియస్ ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీడిప్ ద్వారా బహుమతులు

**డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో కొనసాగుతున్న పథకం**



కావలి,

ప్రయాణికులను ఆకర్షించడానికి ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో వారు ప్రారంభించిన పథకం విజయవంతంగా కొనసాగుతుందని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ వారి సహకారంతో ప్రారంభించిన ఈ పథకం ప్రకారం బస్సులో ఒక పెట్టెను ఏర్పాటు చేస్తారు. బస్సులో ప్రయాణించినవారు తమ టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్ వ్రాసి పెట్టెలో వేయాలి. నెలకు ఒకసారి లక్కీడిప్ ద్వారా రూట్ కు ఒక్కరిని ప్రయాణికులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేస్తారు. మంగళవారం లక్కీ డిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి విలువైన చీరలు అందజేశారు. పెద్దపవని – లింగసముద్రం రూటులో కావలి పట్టణానికి చెందిన జి శ్రీనివాసులు , కొమ్మి – కొండాపురం రూటులో ఎర్రబల్లి గ్రామానికి చెందిన యస్కె రఫీ, అల్లూరు రూటులో కావలికి చెందిన డి వీరాంజనేయులు బహుమతులు అందుకున్నారు. బహుమతులను డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ( ఆపరేషన్స్ %డ% కమర్షియల్ ) యస్కె షమీమ్ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పథకాన్ని అల్లూరు, కొండాపురం, లింగసముద్రం రూట్లలోని బస్సులకు పరిమితం చేశామని అన్నారు. ఆయా రూట్ల ప్రజలు ప్రమాదభరితమైన అక్రమ వాహనాలలో కాక సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ఆకర్షణీయమైన బహుమతులు పొందాలని కోరారు. ఈ పథకానికి ఆర్థిక సహకారం అందిస్తున్న డాక్టర్ మంచికంటి రామస్వామికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) కల్పనా రెడ్డి, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, బస్టేషన్ మేనేజర్ యం రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, ఏడిసి పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# నా కుమారుడికి అన్యాయం చేస్తున్నారు

## -సంజూ శాంసన్ తండ్రి ఆగ్రహం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసిన జట్టులో టీమ్ఇండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్?కు చోటు కల్పించకపోవడం క్రికెట్ ప్రియుల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. వైట్?బాల్ క్రికెట్?లో సంజు రీసెంట్ ఫామ్ చూస్తే, అతడిని కచ్చితంగా ఎంపిక చేస్తారనే అంతా భావించారు. కానీ అతడిని సెలెక్ట్ చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో కేరళ క్రికెట్ సంఘంపై సంజూ శాంసన్ తండ్రి శాంసన్ విశ్వనాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు. విజయ్ హజారే టోర్నీలో ఆడడని సంజూ శాంసన్ శిక్షణా శిబిరం ప్రారంభానికి ముందే తెలియజేశాడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కేసీఏపై శాంసన్ విశ్వనాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "శిక్షణా శిబిరంలో పాల్గొనని ఇతర ఆటగాళ్లు విజయ్ హజారేలో ఎలా ఆడారు. వాళ్లెవరో నాకు తెలుసు. దానికి కేసీఏ దగ్గర సమాధానం ఉందా?. సంజు కంటే ముందు నా పెద్ద కొడుకు సాలీ కేరళ తరఫున ఆడాడు. అండర్-19 జట్టు తరఫున సెంచరీ చేశాడు. ఆ తర్వాత రంజీ క్యాంప్?కు హాజరైన అతడు మంచి పెర్ఫామెన్స్ ఇచ్చాడు. కానీ అతనికి రంజీ ట్రోఫీ జట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత కేరళ అండర్-25 జట్టులోకి వచ్చినా అవకాశాలు ఇవ్వలేదు." అని శాంసన్ విశ్వనాథ్ వ్యాఖ్యానించారు. కేరళ క్రికెట్ అసోసియేషన్?లో కొంతమందికి తన కుమారుడు శాంసన్ మీద వ్యతిరేకత ఉందని ఆరోపించారు విశ్వనాథ్. "సంజు కంటే ముందే భారత జట్టుకు ఆడాల్సిన నా పెద్ద కొడుకుకి అవకాశం దక్కలేదు. కేసీఏలో ఉన్న కొద్ది మంది వ్యక్తులు నా కుమారుడికి వ్యతిరేకంగా పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకసారి రంజీ మ్యాచ్?లో సంజు రెండు మోకాళ్లకు గాయాలయ్యాయి. అప్పుడు విశ్రాంతి కోసం సెలవు అడగడానికి అప్పటి కేసీఏ అధ్యక్షుడి టీసీ మాథ్యూ వద్దకు వెళ్లాను. అతడితో చాలా గౌరవంగా మాట్లాడాను. కానీ నాతో అతడు వాగ్వాదానికి దిగారు. నాతో చాలా దారుణంగా మాట్లాడారు." అని ఓ ఇంటర్వ్యూలో శాంసన్ విశ్వనాథ్ ఆరోపించారు. "పిల్లలు ఏం పొరపాటు చేశారో నాకు తెలియదు. ఏదైనా తప్పు చేసి ఉంటే నాకు ఫోన్ చేస్తే సమాధానం చెప్పేవాడిని. మేం ఎప్పుడూ కేసీఏకు వ్యతిరేకంగా లేము. కేసీఏలోని కొందరికే మాతో సమస్య. వారికి నమస్కారం పెట్టకపోయినా ఇబ్బందే. తాను మాట్లాడేది జయేశ్ జార్జ్ (కేసీఏ అధ్యక్షుడు), వినోద్ కుమార్ (బోర్డు కార్యదర్శి) గురించి కాదు. చిన్న చిన్న విషయాలకు ప్రతిదాన్ని విషంగా మార్చే కొంతమంది చిన్న వ్యక్తులు ఉన్నారు. నాకు కావలసిందల్లా సంజు ఆడటానికి న్యాయమైన అవకాశం. ఏదైనా తప్పు జరిగితే మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం. దాన్ని సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని శాంసన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మరోవైపు సంజు రీసెంట్?గా విజయ్ హజారే ట్రోఫీ ఆడకపోవడం వల్లే, జట్టు నుంచి తప్పించారనే వాదనలు వినిపిస్తున్నాయి. టీమ్?ఇండియాకు ఆడాలనుకునే ప్లేయర్స్ దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలి. కానీ సంజూ శాంసన్ మాత్రం విజయ్ హజారే ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే అతడిని ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయకపోయినట్లు ప్రచారం సాగుతోంది.




# 13 ఏళ్ల తర్వాత దేశవాళి టోర్నీల్లోకి కోహ్లీ

టీమ్ఇండియా రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో బరిలో దిగనున్నాడు. గతకొంతకాలంగా ఫామ్? లేమితో సతమతమవుతున్న ఈ స్టార్ క్రికెటర్?, తన పెర్ఫామెన్స్?ను మెరుగుపరుచుకునేందుకు సిద్ధమయ్యాడు. 2012లో చివరగా రంజీ మ్యాచ్ ఆడాడు. మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. ఇక జనవరి 30 నుంచి రైల్వేస్?తో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్?లో దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడు. అంతకుముందు జనవరి 23 నుంచి దిల్లీ, సౌరాష్ట్ర మ్యాచ్ మొదలవనుంది. అయితే మెడనొప్పి కారణంగా విరాట్ ఈ మ్యాచ్ ఆడట్లేదు. కానీ రైల్వేస్?తో మ్యాచ్?కు మాత్రం అందుబాటులో ఉంటానంటూ దిల్లీ క్రికెట్ అసోసియేషన్?కు సమాచారం అందించాడు. దిల్లీ టీమ్ హెడ్ కోచ్ శరణ్?దీప్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్?లు లేని టైమ్?లో అందుబాటులో ఉంటే ప్లేయర్లు తప్పకుండా దేశవాళీ లీగ్?ల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో స్టార్ క్రికెటర్లకు మినహాయింపులు ఉండవని పేర్కొంది. దీంతో రోహిత్ శర్మతో పాటు రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, శుభ్?మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. గతేడాది 10 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 24.52 సగటుతో కేవలం 417 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక శతకం, ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఓవరాల్ గా అన్ని ఫార్మాట్లలో కలిపి గతేడాది 32 ఇన్నింగ్స్ ల్లో 21.83 సగటుతో కేవలం 655 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. మరోవైపు, పేలవ ఫామ్?తో ఇబ్బందిపడుతున్న కోహ్లీకి భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ మద్దతుగా నిలిచాడు. కోహ్లీ మంచి ఫిట్?నెస్?తో ఉన్నాడని, అతడు మరికొన్నేళ్లు క్రికెట్ ఆడొచ్చని అభిప్రాయపడ్డాడు. "నేను ఇప్పటికీ కోహ్లీకి మద్దతు ఇస్తున్నాను. 36 ఏళ్ల వయసులో కూడా అతను ఎప్పటిలాగే ఫిట్?గా ఉన్నాడు. అతని ఫిట్?నెస్ స్థాయిలు అద్భుతంగా ఉన్నాయి." అని బంగర్ అన్నాడు.

# అర్ష్‌దీప్ సింగ్‌ను ఊరిస్తోన్న భారీ రికార్డు

ఇంగ్లాండ్ తో తొలి టీ20 మ్యాచ్ కు ముందు టీమిండియా యంగ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ను ఓ భారీ రికార్డు ఊరిస్తోంది. అతడు టీ20ల్లో భారీ రికార్డుకు అతి చేరువలోకి వచ్చాడు. అంతర్జాతీయ టీ20ల్లో మరో రెండు వికెట్లు తీస్తే.. ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా నిలుస్తాడు. ఇంగ్లాండ్‌తో జనవరి 22 నుంచి ప్రారంభం కానున్న ఐదు టీ20 మ్యాచుల సిరీస్‌లో అర్ష్‌దీప్ ఈ రికార్డును చేరుకోవడం ఖాయం. కాగా, ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌కు సెలెక్ట్ అయిన అర్ష్‌దీప్.. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్ లోనూ స్థానం సంపాదించుకున్నాడు. టీ20ల్లో అర్ష్‌దీప్ సింగ్‌కు మంచి రికార్డే ఉంది. గత ఏడాది జరిగిన టీ20 వరల్డ్ కప్ ను టీమిండియా గెలుచుకోవడంలో అర్ష్‌దీప్ కీలకంగా వ్యవహరించాడు. 8 మ్యాచుల్లో 17 వికెట్లు తీశాడు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 ల్లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అగ్ర స్థానంలో ఉన్నాడు. 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్లతో టాప్ లో ఉన్నాడు. ఆ తర్వాత అర్ష్‌దీప్ సింగ్ 60 మ్యాచుల్లో 95 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.కాబట్టి ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరగబోయే సిరీస్‌లో అర్షదీప్ సింగ్ ఐదు వికెట్లు తీయగలిగితే.. టీ20ల్లో 100 వికెట్లు ఖాతాలో వేసుకున్న తొలి భారత బౌలర్‌గానూ రికార్డు సృష్టిస్తాడు.




# షమి ఫిట్‌గా ఉన్నందుకు ఆనందంగా ఉంది

## -భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ

చాలాకాలం తర్వాత టీమిండియా సీనియర్ ఫాస్ట్‌బౌలర్ మహమ్మద్ షమీ మళ్లీ భారత జెర్సీలో కనిపించబోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అనంతరం గాయంతో జట్టుకు దూరంగా ఉన్న షమి, ఇప్పుడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పునరాగమనం చేయడానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్, వన్డే సిరీస్‌తో పాటు తర్వాత జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా అతడు ఎంపికయ్యాడు. షమి రీ ఎంట్రీపై భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. షమి జట్టులో చేరడంతో టీమ్ఇండియా బలం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. షమి ఫిట్‌గా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అతను జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత భారతదేశంలో బౌలర్ అని నేను భావిస్తున్నాను. షమి కొంత భయాందోళనతో ఉండవచ్చు, ఎందుకంటే మోకాలి గాయం తర్వాత చాలా కాలం క్రికెట్ ఆడడం. కానీ దేశవాళీ క్రికెట్లో బెంగాల్ తరఫున ఆడడం అతడికి ఎంతో అనుకూలంగా ఉంటుందని నేను నమ్ముతాను. ఈ అనుభవం రాబోయే మ్యాచ్‌ల్లో అతడికి ఎంతో ఉపయోగపడుతుంది. షమి జట్టులోకి రావడం, బుమ్రాపై భారం తగ్గించడంతో టీమ్ఇండియా ప్రదర్శన మెరుగుపడుతుంది. బుమ్రా ఒక ఎండ్ నుంచి, షమి మరో ఎండ్ నుంచి బౌలింగ్ చేయడం విశేషంగా ఉంటుంది. ఈ ద్వయం టెస్టు క్రికెట్లో కూడా సక్సెస్ అయ్యింది" అని గంగూలీ పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జస్‌ప్రీత్ బుమ్రా పేస్ బౌలింగ్‌లో పెద్ద భారం మోశాడు.అతను ఎక్కువ పని భారం ఉన్న కారణంగా గాయపడ్డాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళన ఉండగా, షమి తిరిగి జట్టులో చేరడం టీమ్ఇండియాకు ఎంతో ఊరట కలిగించిందని చెప్పవచ్చు. ఈవేళ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో బుమ్రా కూడా ఉన్నాడు, అతడు ఫిట్‌గా ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో ఆడనున్నాడు.బుమ్రా, షమి ద్వయం కలిసి రాణించి, భారత్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిపేందుకు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.






# ఒక రోజు ముందే ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన!

ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మరోసారి తన మార్క్ చూపెట్టాడు. భారత పర్యటనలోనే పరిమిత ఓవర్ల కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మెక్‌కల్లమ్.. ఒక రోజు ముందే తుది జట్టును ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. సాధారణంగా టాస్ పడే వరకు తుది జట్లను ప్రకటించరు. పిచ్ కండిషన్స్.. టాస్ ఫలితాన్ని బట్టి చివరి నిమిషంలో కూడా తుది జట్టును మారుస్తుంటారు. కానీ దూకుడుకు మారు పేరైన బ్రెండన్ మెక్ కల్లమ్ ఒక రోజు ముందే ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌ల కోసం ఇంగ్లండ్.. భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా బుధవారం తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ బరిలోకి దిగే ఇంగ్లండ్ తుది జట్టును ఒక రోజు ముందే ప్రకటించారు. జోస్ బట్లర్ సారథ్యంలో ఇంగ్లండ్ బరిలోకి దిగనుంది. ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ ఏడాది తర్వాత టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. అతను చివరగా 2023 డిసెంబర్‌లో వెస్టిండీస్‌తో టీ20 మ్యాచ్ ఆడాడు. ఆదిల్ రషీద్‌ను స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్నారు. యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల వైస్ కెప్టెన్‌గా నియమించారు. జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, గస్ అట్కిన్సన్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. ఆదిల్ రషీద్‌తో పాటు లియామ్ లివింగ్ స్టోన్ స్పిన్ బౌలింగ్ చేయనున్నాడు. ఒక రోజే ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంపై నెటిజన్లు బ్రెండన్ మెక్ కల్లమ్‌ను కొనియాడుతున్నారు.'ఏం గుండెరా అది'అని కామెంట్ చేస్తున్నారు. 2022లో ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రెండన్ మెక్‌కల్లమ్.. బజ్ బాల్‌తో టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చాడు. ఇంగ్లండ్‌కు సానుకూల ఫలితాలు రాకున్నా.. ఈ తరహా అప్రోచ్‌తో టెస్ట్ క్రికెట్‌కు క్రేజ్ పెరిగింది. గతేడాదే అతని కాంట్రాక్ట్ ముగిసింది. అయితే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు. అతని కాంట్రాక్ట్‌ను 2027 వరకు పొడిగించింది. అంతేకాకుండా వైట్‌బాల్ ఫార్మాట్ కోచింగ్ బాధ్యతలను కట్టబెట్టింది. దాంతో మెక్‌కల్లమ్ ఇంగ్లండ్‌కు పూర్తి స్థాయి కోచ్‌గా మారాడు. గతేడాది సెప్టెంబర్‌లోనే నియామకమైనా.. భారత పర్యటనతోనే పరిమిత ఓవర్ల కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు.

**భారత్‌తో తొలి టీ20కి ఇంగ్లండ్ తుది జట్టు:**

బెన్ డకెట్, ఫిల్ సాల్ట్(వికెట్ కీపర్), జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్ స్టోన్, జాకబ్ బెథెల్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

# నేటి నుంచి భారత్-ఇంగ్లాండ్ టీ20 సిరీస్

## కోల్‌కతా వేదికగా జరగనున్న తొలి టీ20 మ్యాచ్-ముమ్మరంగా సాధన చేస్తున్న ఇరు జట్లు

గంభీర్ హెడ్‌కోచ్‌గా నియమితుడయ్యాక భారత్ రాణించిన ఫార్మాట్ ఏదైనా ఉందంటే అది టీ20 ఫార్మాటే. వన్డేల్లో ఆడిన మూడు మ్యాచులలోనూ ఓడిపోయింది. టెస్టుల్లోనూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో సిరీస్ కోల్పోయింది. ఇక మరో నెల రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. గంభీర్ కోచ్‌గా కొనసాగాలంటే.. ఆ టోర్నీతో పాటు.. ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లో భారత్ సత్తాచాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే సూర్యకుమార్ నేతృత్వంలోని భారత జట్టు.. ఇంగ్లాండ్ జట్లు అక్కడికి చేరుకుని ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. టీ20 ఛాంపియన్ హోదాలో భారత్.. జట్టు నిండా హిట్టర్లతో ఇంగ్లాండ్ బరిలోకి దిగుతోంది. దీంతో ఈ సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదవుతాయనే అంచనాలు ఉన్నాయి. గతేడాది టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత కెప్టెన్ రోహిత్, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీలు ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. దీంతో జట్టు మొత్తం పూర్తిగా కుర్రాళ్లతో నిండిపోయింది. బౌలర్లు ఎవరనేది చూడకుండా బంతి పడటమే ఆలస్యం.. స్టాండ్స్‌లోకి పంపించాలనే లక్ష్యంతో భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. టీ20 ప్రపంచకప్ తర్వాత భారత్ 11 మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఏడు సార్లు 200 పైచిలుకు స్కోరు నమోదు చేయడం గమనార్హం. టెస్టుల్లోనే బజ్‌బాల్ ఆటతో పరుగుల వరద పారించిన ఇంగ్లాండ్ జట్టు.. టీ20ల్లో అంతకుమించి సత్తాచాటాలని భావిస్తోంది. కేవలం టెస్టులకే కోచ్‌గా ఉన్న మెక్‌కల్లమ్ ఇప్పుడు పరిమిత ఓవర్ల జట్టుకు కూడా కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. దీంతో అతడి నేతృత్వంలో ఆ జట్టు ఎలా రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

**ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహమ్మద్ షమీ, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్)

**ఇంగ్లాండ్ జట్టు:**

జోస్ బట్లర్ (కెప్టెన్), మార్క్ వుడ్, ఫిల్ సాల్ట్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్‌టన్, బెన్ డకెట్, బ్రైడన్ కార్సే, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, రెహాన్ అహ్మద్.






# రెడ్ కాటన్ చీరలో అందాల దివి

సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసే ముద్దుగుమ్మ దివి మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చ  బిగ్‌బాస్‌తో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ దివి. అంతకు ముందు పెద్దగా ఈ అమ్మడి గురించి ప్రేక్షకులకు తెలియదు. ఎప్పుడైతే ఈ అమ్మడు బుల్లి తెరపై బిగ్ బాస్ ద్వారా అలరించిందో అప్పటి నుంచి ఈ అమ్మడికి సోషల్ మీడియా ద్వారా మంచి క్రేజ్ దక్కింది. అంతే కాకుండా సినిమాల్లోనూ ఆఫర్లు వస్తున్నాయి. ఇటీవల సంక్రాంతి కానుకగా వచ్చిన డాకు మహారాజ్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించిన విషయం తెల్సిందే. అయితే అందంకు తగ్గట్టుగా మంచి ఆఫర్లు రావడం లేదు అనేది కొందరి అభిప్రాయం. ఈమె అందం సోషల్ మీడియాకే పరిమితం అవుతోంది.  సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసే ముద్దుగుమ్మ దివి మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి రెడ్ కాటన్ చీరలో దివి కనిపించింది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే నడుము మడతలను చూపిస్తూ దివి కవ్విస్తోంది. టాలీవుడ్‌లో ఉన్న ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే దివి అందం విషయంలో చాలా ముందు ఉంటుంది. అంతే కాకుండా నటనలోనూ ఇప్పటికే చాలా సార్లు నిరూపించుకుంది. అయినా ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. %శాశ్రీంశీ =ఘుం% – మరో పాన్ ఇండియా నిర్మాతపై కూడా ఐటీ దాడులు ఇలాంటి చీర కట్టు ఫోటోల్లో, మోడ్రన్ డ్రెస్‌ల్లో, స్కిన్ షో చేసే ఫోటోల్లో ఈ అమ్మడు అలరిస్తూ వచ్చింది. ఎన్నో సార్లు ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అయ్యాయి. మరోసారి ఈమె అందమైన ఫోటోలను సోషల్ మీడియాలో నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. సాధారణంగానే చీర కట్టులో దివి చాలా అందంగా ఉంటుంది. ఈసారి అంతకు మించి అందంగా ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ కాటన్ చీరలోనూ ఇంత అందంగా కనిపించవచ్చు అని దివి నిరూపించింది అంటూ నెటిజన్స్ కొందరు ఈమె ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ తెగ లైక్ చేస్తున్నారు.  సినిమాల్లో లీడ్ రోల్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్న దివికి చిన్నా చితకా ఆఫర్లు మాత్రమే వస్తున్నాయి. పెద్ద హీరోల సినిమాల్లో చిన్న పాత్రలు, చిన్న హీరోల సినిమాల్లో ఒక మోస్తరు గుర్తింపు ఉన్న పాత్రలను ఈమె చేస్తుంది. కేవలం సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ వస్తుంది. గేమ్ షోల్లో అప్పుడప్పుడు కనిపిస్తూ వస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువగా ఈ అమ్మడు సందడి చేస్తూ ఉంటుంది. తెలుగు అమ్మాయి కాకుంటే దివికి కచ్చితంగా టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కేవి అనేది కొందరి అభిప్రాయం. దివి టాలీవుడ్‌లో కాకుండా ఇతర భాషల్లో ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది కదా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు



# గోపీచంద్ సినిమా కోసం నలుగురు డైరెక్టర్లు

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్–లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# మృణాల్ కి లక్కీ ఛాన్సే.. కానీ..!

మృణాల్ ఠాకూర్ సౌత్ క్రేజ్ ని బాలీవుడ్ మేకర్స్ కూడా వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆమెకు వెరైటీ పాత్రలు ఇస్తున్నారు.  సీతారామం తో సూపర్ హిట్ అందుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. సీతారామం తర్వాత వెంటనే హాయ్ నాన్న పడటం అది కూడా హిట్ అవ్వడంతో అమ్మడికి తిరుగు లేదని అనుకున్నారు. ఐతే థర్డ్ సినిమాగా చేసిన ఫ్యామిలీ స్టార్ షాక్ ఇవ్వడంతో కాస్త డల్ అయ్యింది. ఐతే మృణాల్ ఇటు టాలీవుడ్ లోనే కాదు బాలీవుడ్ లో కూడా దూసుకెళ్తుంది. అక్కడ కూడా వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది.  మృణాల్ ఠాకూర్ సౌత్ క్రేజ్ ని బాలీవుడ్ మేకర్స్ కూడా వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆమెకు వెరైటీ పాత్రలు ఇస్తున్నారు. బాలీవుడ్ లో తనకు సరైన పాత్రలు రావట్లేదని ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఇప్పుడు అక్కడ కూడా తనని గుర్తిస్తున్నందుకు సంతోషిస్తుంది. ఐతే లేటెస్ట్ ఆ అమ్మడి ఖాతాలో ఒక క్రేజీ సినిమా వచ్చి చేరింది. 2013 లో రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన మర్యాద రామన్న రీమేక్ గా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ సినిమా వచ్చింది. ఆ సినిమాకు సీక్వెల్ గా పార్ట్ 2 చేస్తున్నారు.  సన్ ఆఫ్ సర్దార్ 2లో మృణాల్ ఠాకూర్ కి ఛాన్స్ వచ్చింది. అజయ్ దేవగన్ నటిస్తున్న ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల అమ్మడు సంతోషపడుతుంది. రాజమౌళికి ఈ సన్ ఆఫ్ సర్దార్ 2 కి ఏమాత్రం సంబంధం లేదు. ఐతే ఈ సీక్వెల్ మాత్రం ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు మేకర్స్. ముఖ్యంగా మృణాల్ కి ఇదొక మంచి అవకాశమని అంటున్నారు. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో తన అభినయంతో మెప్పించిన మృణాల్ కి బాలీవుడ్ లో కూడా అలాంటి ఛాన్స్ వచ్చిందని అంటున్నారు.  సన్ ఆఫ్ సర్దార్ 2 లో ఆమెది కూడా మంచి పాత్ర అని.. సినిమాలో ఆమె సీన్స్ కూడా హైలెట్ గా నిలుస్తాయని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2 తర్వాత మృణాల్ ఠాకూర్ కెరీర్ మళ్లీ జోష్ అందుకుంటుందని చెబుతున్నారు. మృణాల్ కూడా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా తన దాకా వచ్చిన ప్రతి సినిమా చేస్తూ అలరిస్తుంది. మరి సన్ ఆఫ్ సర్దార్ 2 మృణాల్ కి ఎలాంటి క్రేజ్ తెచ్చి పెడుతుందో చూడాలి. రాజమౌళి రిఫరెన్స్ ఉన్న సినిమా సీక్వెల్ అనేయగానే మృణాల్ మరో ఆలోచన లేకుండా ఈ సినిమా చేసేందుకు ఓకే చెప్పిందని టాక్




# అనుపమ కెరీర్ మళ్లీ రివర్స్ అవుతోందా?

ఇండస్ట్రీలో మడి కట్టుకుని కూర్చుం టే పనవ్వదని భావించిన అమ్మడు తనలో సిసలైన నటిని తట్టి లేపి సంచలమైంది. మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ముగిసింది అనుకుంటోన్న సమయంలో 'రౌడీ బోయ్స్' తో ఒక్కసారిగా ఫేమస్ అయింది. ఇండస్ట్రీలో మడి కట్టుకుని కూర్చుం టే పనవ్వదని భావించిన అమ్మడు తనలో సిసలైన నటిని తట్టి లేపి సంచలమైంది. అప్పటి నుంచి మాలీవుడ్ అందానికి తిరుగులేదు. గత ఏడాది 'టిల్లు స్క్వేర్' తో గ్రాండ్ సక్సెస్ అందుకుంది.  ఆ సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అయితే ఈ సక్సెస్ టాలీవుడ్ కంటే ఇతర భాషల్లోనే ఎక్కువగా అవకాశాలు తెచ్చి పెట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే తెలుగు కంటే మాలీవుడ్, కోలీవుడ్ లోనే ఎక్కువగా సినిమాలు చేస్తోంది. తెలుగులో 'పరదా'లో నటిస్తోంది. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. ఈ సినిమా సక్సెస్ అయితే గనుక అనుపమ కెరీర్ మరో కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సోలో నాయికగా మరిన్ని అవకాశాలు అందు కోవడానికి ఛాన్స్ ఉంది.  ఇక మాలీవుడ్ లో మూడు సినిమాలు...కోలీవుడ్ లో మూడు సినిమాలు ఏక కాలంలో చేస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటి విజయాలు అనుపమ కెరీర్ని ఆయా పరిశ్రమల్లో మరింత స్ట్రాంగ్ చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన చిక్కేంటి? అంటే అమ్మడు టాలీవుడ్ లో సూపర్ హీరోయిన్ గా వెలిగిపోవాలని కలలు కంటోంది. ఇతర భాషల తరహాలో తెలుగులో మాత్రం బిజీ అవ్వడం లేదు. రెండు..మూడు సినిమాలు చేయడం మినహా కంటున్యూగా కమిట్ అవ్వలేకపోతుంది. 2024లో 'టిల్లుస్క్వేర్' చేసింది. అంతకు ముందు ఏడాది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి. 'టిల్లు స్క్వేర్' తర్వాత వరుసగా తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది అనుకుంటే? అందకు భిన్నంగా ఇతర భాషల్లో బిజీ అయింది. ఎక్కడైనా నటి బిజీగా ఉంటే సంతోషించే అభిమానులెంతో మంది



# 'స్పిరిట్' లో మెగా వారసుడా?

తన టెక్నికల్ టీమ్ ఇప్పటికే ఫిక్సైందని వినిపిస్తుంది. బ్యాలెన్స్ కీలక నటీనటుల ఎంపిక మాత్రం ఇంకా పూర్తవ్వలేదు.  పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' కి జోరుగా సన్నాహాకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ లాక్ చేసుకున్న సందీప్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. తాను రాసుకున్న పాత్రలకు ఎలాంటి నటీనటులైతే బాగుంటుంది? అన్న దానిపై సీరియస్ గా దృష్టి పెట్టి పని చేస్తున్నాడు. తన టెక్నికల్ టీమ్ ఇప్పటికే ఫిక్సైందని వినిపిస్తుంది. బ్యాలెన్స్ కీలక నటీనటుల ఎంపిక మాత్రం ఇంకా పూర్తవ్వలేదు.  ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా ఆ పనుల్లోనే బిజీ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో ఓ కీలక పాత్రకు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ని ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారుట. ఇప్పటికే వరుణ్ తో సందీప్ చర్చలు జరుపుతున్నాడుట. అవి ఇంకా ఓ కొలిక్కి రాలేదు గానీ వరుణ్ నుంచి కూడా పాజిటివ్ సైన్ వచ్చినట్లు వినిపిస్తోంది. ఇది 'స్పిరిట్' లో నెగిటివ్ రోల్ అని సన్నిహితుల సమాచారం.  హీరో పాత్రకు చాలా ధీటుగా ఈ రోల్ ని రాసినట్లు వినిపిస్తుంది. సందీప్ సినిమాల్లో హీరో–విలన్ పాత్రలు ఎంత బలంగా ఉంటాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. యానిమల్  తో అది ప్రూవ్ అయింది. 'స్పిరిట్' పక్కా రా మెటీరియల్ అని ముందే హింట్ ఇచ్చేసాడు. నాలుగైదు రకాల డ్రగ్స్ ఇచ్చిన మత్తులా ఈ సినిమా కథ ప్రేక్షకులకు అందిస్తుందని అన్నాడు. అంటే అందులో పాత్రలు ఎంత స్ట్రాంగ్ గా ఉంటాయి? అన్నది గెస్ చేయొచ్చు. మరి వరుణ్ ఎంట్రీ ఉంటుందా? ఉండదా? అన్నది తుది దశ చర్చలు తర్వాత కన్ఫమ్ అవుతుంది. కానీ ఈ ఛాన్స్ నిజమైతే వరుణ్ కి మంచి అవకా శమనే చెప్పాలి. ఒక్క సినిమాతో వరుణ్ పాన్ ఇండియాలో సంచలనమవుతాడు. తాను ఇప్పటికే సోలోగా ఓ పాన్ ఇండియా అటెంప్ట్ చేసి ఫెయిలయ్యాడు. ఫలితం తాను ఆశించిన విధంగా రాలేదు. మరి సందీప్ ఆఫర్ ని గనుక కాదనకుండా ఉంటే? తాను అనుకున్నది రీచ్ అవ్వడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి



Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com